5వ పాఠం జూలై 25-31

# సమస్తమును దేవుని మహిమ కొరకు

## సబ్బాతు మధ్యాహ్నము జూలై 25

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 8; అపొ.కా.15:20; 1కొరింథి 9:1-6; 1కొరింథి 10:5-22; ద్వితి 6:4,5; మార్కు 12:28-31.**

**కంఠతవచనం : "కాబట్టి మీరు భోజనము చేసినను, పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడి" (1కొరింథి 10:31).**

మొదటి కొరింథి 8−10లో లైంగికత్వమునకు సంబంధించి లేక లైంగిక ప్రవర్తనను గూర్చి అధ్యాయములు 5−6లో చర్చ జరుపుటయే గాక అదే సమయములో కొరింథీయుల నుండి లేవనెత్తబడిన కొన్ని ప్రత్యేకమైన ప్రశ్నలకు (1కొరింథి 7:1) పౌలు సమాధానాలు చెప్పాడు. కొరింథి మొదటి పత్రిక యొక్క మిగిలిన భాగమంతయు అధికముగా సమాధానములతోనే వ్యాపించియున్నది.

1కొరింథి 7లో కనిపించే పరివర్తన చెందే స్వభావము, లైంగిక అవినీతి 5−7 అధ్యాయాలు మరియు విగ్రహారాధన 8−10 అధ్యయాలు వంటి అంశాలతో సంబంధము కలిగియున్నట్లు సూచిస్తుంది. నిజానికి నూతన నిబంధనలో తరచుగా ఈ అంశాలను కలిపి పేర్కొనడాన్ని గమనించవచ్చు. (అపొ.కా. 15:20,29; అపొ.కా. 21:25; 1కొరింథి 6:9; ఎఫెసి 5:5; కొలస్స 3:5; ప్రకటన 21:8; ప్రకటన 22:15).

సాధారణముగా పౌలు లైంగిక అవినీతిని గూర్చి 1కొరింథి 5−7లో పేర్కొనినను, ఆయన ప్రధాన లక్ష్యము విగ్రహారాధన సమస్యను వారి దృష్టికి తీసుకొని వెళ్ళుటకు 1కొరింథి 8−10లో చర్చించెను. ఈ రెండింటి నుండి క్రైస్తవులు పారిపోవలెనని ఆయన సూచించాడు. (1కొరింథి 6−18; 1కొరింథి 10:14).

గత వారము పాఠములో మన దేహములు పరిశుద్ధాత్మకు ఆలయములై ఉన్నవని చదువుకున్నాము మరియు లైంగిక అవినీతి నుండి పారిపోవాలని చదివాము (1కొరింథి 6:19,20). ఈ వారం సమస్తమును దేవుని మహిమ కొరకు చేయాలనే ధ్యానాంశముతో విగ్రహారాధన నుండి కూడా పారిపోవాలని చదువుకొనబోవుచున్నాము (1కొరింథి 10:31).

− ఆగష్టు 1 సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతుబడి పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

ఆదివారం జూలై 26

# జ్ఞానమునకు విరుద్ధముగా ప్రేమ

**1కొరింథి 8:1-13 చదువుడి. జ్ఞానమునకు ప్రతిగా ప్రేమను పౌలు ఎందుకు ఎంచుకొనెను? ఇక్కడ సందర్భము ఏమిటి? ఏ విషయాన్ని ఆయన వివరించుచున్నాడు?**

పౌలు విగ్రహములకు అర్పించిన ఆహారమనే ఒక లోతైన అంశమును ప్రధాన విషయముగా ఎంచుకొనెను. ఇతరుల యెడల ప్రేమ లేకపోవడమనే అంశమే ఆయన చర్చించబోయే అంశము (1కొరింథి 8) విగ్రహములకు అర్పించిన ఆహారమనే అంశము వలన కొరింథులో ఉన్న సంఘము రెండు గుంపులుగా చీలిపోయెను. ఇతర దేవతలు లేక దేవుళ్ళు అనే వారు అసలు ఉనికిలో లేరనే జ్ఞానము కలిగిన కొందరు విశ్వాసులు విగ్రహాలకు అర్పించిన ఆహారమును తినుటలో తప్పులేదని నమ్ముచున్నారు. (1కొరింథి 8:4) వీరు బలవంతులు అని భావించుచున్నారు (1కొరింథి 4:10) ఇటువంటి ప్రవర్తన కలిగినవారిని వ్యతిరేకించే విశ్వాసులను "బలహీనులని" పిలిచిరి (1కొరింథి 8:9-12). వారు గత విగ్రహారాధన అనుభవమునకు సంబంధించిన మూఢ విశ్వాసులనుండి ఇంకను వెలుపలికి రానందున పౌలు వారి మీద అటువంటి ముద్ర వేసెను. బలవంతులని భావించినవారు విగ్రహాలకు అర్పించిన ఆహారమును తినుటను చూచిన వారు, క్రైస్తవ మతము మరియు విగ్రహారాధన ఈ రెండు కూడా ఒకదానినొకటి ప్రోత్సహించుకొనుచున్నవి లేక రెండు అనుకూలముగానే కలిసి మెలిసి ఉన్నాయనే భావము కలుగజేయుచున్నవి. అందుచేత బలవంతులు అని పిలువబడిన వారు బలహీనులని పిలువబడిన వారికి ఆటంకముగా ఉండకూడదని పౌలు కోరెను.

విగ్రహములకు అర్పించిన ఆహారమును తినే విషయములో బైబిలు చాలా వ్యతిరేకతను చూపించెను. (అపొ.కా. 15:20, 29; అపొ.కా. 21:25ను ప్రకటన 2:14,20తో పోల్చి చూడుడి) అయితే ఈ వాక్యాలలో కనిపిస్తున్నంత తీవ్రమైన రీతిలో పౌలు మాట్లాడలేదు. జ్ఞానమును దుర్వినియోగపర్చిన యెడల అది ఐకమత్యమును పాడు చేయుననే ఉద్దేశముతో పౌలు వాటిని తీవ్రముగా ఖండించలేదు. జ్ఞానమనునది దానంతట అది పాపము కాదని తెలిసినవాడై పౌలు జ్ఞానమును విమర్శించలేదు. జ్ఞానమును విమర్శిస్తే సంఘములో చీలిక ఏర్పడవచ్చుననే భావముతో దాని మూలమున సంఘము దెబ్బతినకూడదని ఆలోచించెను. ప్రేమలేని జ్ఞానము యథార్థమైనది కాదు (1కొరింథి 8:2). దేవుని ప్రేమించుట, ఆయన గూర్చి తెలుసుకొనుట ద్వారానే యథార్థమైన జ్ఞానము వృద్ధి చెందును (1కొరింథి 8:3).

ద్వితియో 6:4ను పౌలు ఎంచుకొని విశ్వాసులు ఒకే ఒక దేవుడున్నాడనే విషయాన్ని తెలుసుకొనవలెనని చూపించాడు. (1కొరింథి 8:4-6) ద్వితి 6:4,5లో భావమునే పౌలు అనుసరించాడు. మన దేవుడే ఏకైక దేవుడైయున్నాడనే ఆజ్ఞను పౌలు వెంబడిస్తూ "నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను" అని చెప్పెను. అందునుబట్టి పౌలు మరియు మోషే ఇరువురు కూడా ప్రేమలేని జ్ఞానము వ్యర్థమని నమ్మిరి.

"బలవంతులు" వారికున్న జ్ఞానము మీద నమ్మకము పెట్టుకొని విగ్రహాలకు అర్పించిన ఆహారము తినుట వల్ల హాని ఉండదని నమ్మిరి. బుధ, గురువారం పాఠాల్లో చూచినట్లు పౌలు కొన్ని పరిస్థితులను బట్టి వారిని సమర్ధించినను అది బలహీనులకు గుదిబండగా ఏర్పడకూడదని భావించెను" (1కొరింథీ 8:9) అట్లా గుదిబండగా ఏర్పడితే బలహీనులకు న్యాయము జరగదని గ్రహించి విగ్రహాలకు అర్పించిన ఆహారము తినకూడదని చెప్పెను. (1కొరింథీ 8:9) క్రీస్తు ప్రేమగల క్రైస్తవులు తమ్మును తాము ఉపేక్షించుకొని ఇతరుల కొరకు ప్రేమ కలిగి ఉండాలి.

**ప్రేమ లేకుండా జ్ఞానమున్నా అది చెడుగా మారవచ్చునని పౌలు వాదించెను (1కొరింథీ 8). ఏ పరిస్థితులలో ప్రేమ లేని జ్ఞానము చెడుగా మారును?**

**సోమవారం** **జూలై 27**

## స్వార్ధము లేని ప్రేమ

**1కొరింథీ 9:1-6 చదువుడి. ప్రేమ చేత ప్రేరేపింపబడిన వారు స్వప్రయోజనమును ఆశింపక ఆచరణాత్మకమైన జీవితమును జీవించగలుగుదురనుటకు ఈ వాక్యము ఏవిధముగా సహాయపడును?**

ముందుగా ఇక్కడ పౌలు తన అపొస్తలత్వమును సమర్ధించుకుంటున్నట్లు 1కొరింథీ 9లో చూడగలము. ఈ చర్చ జ్ఞానమునకు ప్రతిగా ప్రేమ అని గతించిన పాఠములో నేర్చుకున్న దానితో పాటు ఎటువంటి సంబంధములేదు. ప్రధమముగా బైబిలును వ్రాసినప్పుడు అందులో అధ్యాయాలుగా విడదీయలేదు అనే విషయాన్ని మనము మరచిపోకూడదు. పౌలు 1కొరింథీ 9లో వ్రాసిన విషయాలు దానికిముందున్న విషయాలతో వేరు చేయబడలేదు. నిజానికి 1కొరింథీ 9 స్వప్రయోజనమును ఆశించని క్రీస్తు యొక్క ప్రేమను ఆచరణాత్మక ఉదాహరణగా సహోదరుల కొరకు వ్రాయబడెను. ప్రేమను చూపించుట కొరకు పౌలు తనకున్న కొన్ని హక్కులను త్యాగము చేసెను.

"తినుటకును త్రాగుటకును" (1కొరింథీ 9:4) ఇక్కడ ఆహారము మరియు పానీయము అనగా ఆర్ధికపరమైన సహాయము అని అర్ధము. ఒక అపొస్తలుడుగా పౌలు తాను ఎవరికైతే సువార్తను ప్రకటించుచున్నాడో వారి నుండి తన పోషణ నిమిత్తము ఆహార పదార్ధాలు స్వీకరించే హక్కు ఆయనకున్నది. తన కాలములో సువార్త పరిచర్య చేస్తున్న ఇతర మతనాయకులు వారి పోషణ నిమిత్తము అవసరమైన వస్తు సామగ్రి తీసుకునే వారు. అయితే పౌలు మాత్రము ఆలాగు చేయలేదు. తనను పోషించుకొనుటకు డేరాలు తయారు చేసేవాడు. (అపొ.కా. 18:3).

**విశ్వాసురాలైన భార్యను వెంట బెట్టుకొని తిరుగుట (1కొరింథీ 9:5)** వివాహము చేసుకున్న అపొస్తలుడు ఎవరైనా సరే, తన భార్యతో కలిసి సువార్త యాత్ర చేయుటకు అనుమతించేవారు. ఆమె ఖర్చులను కూడా సంఘమే భరించేది. సువార్త పరిచర్యలో సువార్తికులుగా భార్యభర్తలు ఇరువురు పాల్గొనేవారు. అటువంటి జంటలకు ఉదాహరణగా ప్రిస్కిల్ల మరియు అకుల ఉన్నారు. (రోమా 16:3) మరియు అంద్రోనీకును, యూనీయకును ఉన్నారు (రోమా 16:7) అయితే పౌలు మాత్రము అవివాహితుడు (1కొరింథీ 7:8) పౌలు వివాహము చేసుకొని తన భార్యను వెంట బెట్టుకొని సంఘము చెల్లించే ఆర్ధిక సహాయము పొందుటకు యోగ్యుడే.

**జీవించుట కొరకు పనిచేయనవసరము లేదు (1కొరింథి 9:6)** పౌలు మరియు బర్నబాలు వారు చేయుచున్న సువార్త పరిచర్యకు బదులుగా జీతము తీసుకొనుటకు హక్కుదారులే. (1కొరింథి 9:4-6) జీవనోపాధి కొరకు పౌలు గుడారములను తయారు చేసి అమ్మెడివాడు (అపొ.కా. 18:3) అయితే బర్నబా ఏ వృత్తి నైపుణ్యత కలిగినవాడో మనకు తెలియదు. బర్నబా చాలా ఉదార స్వభావుడు అని మాత్రము తెలుసు. తనను తాను పోషించుకొనుటకు సిద్ధపడినవాడు (అపొ.కా. 4:36,37).

1 కొరింథి 9:7-11లో సంఘము నుండి వారి పోషణార్ధము ఆర్థిక సహాయము తీసుకొనవలెనని పౌలు, బర్నాబాలు నిశ్చయించుకున్నారు. ఆ విధానము సక్రమమే అని చూపించారు (1కొరింథి 9:6; 9:11,12) ప్రభువైన యేసే ముందుగానే ఆజ్ఞాపించాడు. సువార్త ప్రచురించువారు సువార్త వలన జీవించవలెనని ప్రభువు నియమించెను (1కొరింథి 9:14) ఈ వాక్యమును 1తిమోతి 5:18తో పోల్చుడి. అయితే పౌలు (1కొరింథి 9:12) స్వప్రయోజనమును ఆశించని సేవకుడుగా మాదిరిగా నిలిచెను. (1కొరింథి 9:1-18) ఆవిధానము కొరింథులో సువార్త పరిచర్య చేయుటకు మేలుకరముగా మారినదని చెప్పెను (1కొరింథి 9:19-23).

**కొన్ని విషయాలను పొందుటకు నీవు హక్కుదారుడవైనను, వాటిని తిరస్కరించుట ద్వారా పరిచర్యలో మంచి సాక్ష్యమిచ్చుటకు సహాయపడునని నీవు తలస్తే అవి ఏమిటి?**

## మంగళవారం జూలై 28

## గడిచిపోయిన కాలము నుండి నేర్చుకొనుట

పౌలు తన సొంత అనుభవము ద్వారా స్వప్రయోజనమును ఆశించని మాదిరిగా తనలో చూపించి, ఇప్పుడు ప్రత్యేకించి విగ్రహారాధన అనే అంశము వైపు తిరిగెను. ఒక విధముగా 1కొరింథి 9:27లో ఉన్న భావమునే 1కొరింథి 10లో అభివృద్ధి పరచి అతడు అనర్హుడుగా ముద్ర వేయించుకొనకుండా పౌలు తన స్వయం శిక్షణను చూపించెను. అతని మాదిరిని కొరింథీయులు అనుసరించాలని కోరుకున్నాడు. కాని, అందరికి అత్యున్నత మాదిరి యేసే (1కొరింథి 11:1).

**1కొరింథి 10:7-11 చదువుడి. అరణ్యములో ఇశ్రాయేలీయులు చేసిన పాపాలు ఏమిటి? వారికి అనుగ్రహించబడిన ఆధిక్యతలు వారి పాపాలను ఎందుకు ఘోరమైనవిగా చేసెను?**

1కొరింథి 10:1-5లో అరణ్యములో దేవుని ప్రజల యొక్క చరిత్రను పౌలు స్మరించుకున్నాడు. మేఘము సముద్రము వంటి విషయాలు దేవుని యొక్క నడిపింపును ఆయన సన్నిధి మరియు మనస్సుకు అవసరమైన సంరక్షణ సూచిస్తున్నవి. అదే సమయములో ఇశ్రాయేలీయులకు అనుగ్రహించబడిన ఆహారము, త్రాగుటకు నీరు దేవుడనుగ్రహిస్తాడు అనుటకు నిదర్శనముగా ఉన్నవి. క్రైస్తవ బాప్తిస్మమునకు సాదృశ్యముగా మేఘము మరియు సముద్రములో ఇశ్రాయేలు యొక్క అనుభవమున్నది. అదేవిధముగా ఆహారము, పానీయము ప్రభురాత్రి భోజనమునకు సాదృశ్యముగా ఉన్నవి.

ఇంకొక మాటలో చెప్పాలంటే 1కొరింథి 10 ఒక విధముగా క్రైస్తవులు ఇశ్రాయేలీయులవలె అవే అనుభవములను జీవించుచున్నారు. పౌలు ఇశ్రాయేలీయుల చరిత్ర వైపు చూచి అటువంటి విధముగా మరొకసారి ఉండకూడదని యోచించుచున్నాడు. వారికి అనుగ్రహింపబడిన అన్ని యోగ్యతలున్నను అనేకమంది ఇశ్రాయేలీయులు పాపపు విషయాలను కోరుకొనియున్నారు. (1కొరింథి 10:6) అనగా విగ్రహారాధన 1కొరింథి 10:7 లైంగిక అవినీతి 1కొరింథి 10:8 ఇక్కడ ఆశ్చర్యపడవలసిన విషయమేమంటే అనేకుల విషయమై దేవుడు సంతోషముగా లేడు (1కొరింథి 10:5).

పురాతన ఇశ్రాయేలు వైపు వేలు చూపుట సులభమైన విషయమే. వారు ఘోర పాపములు చేసిరి అని నిందించుట సులభమే. అయితే క్రైస్తవులు కూడా అట్టి ఘోర పాపములు చేయుటలో సిద్ధహస్తులని పౌలు వాదించెను. క్రీస్తు యొక్క ఘనమైన చరిత్ర తెలిసిన తరువాత కూడా క్రైస్తవులు ఇశ్రాయేలు చేసిన పాపములన్నింటిని చేసిరి. అందును బట్టి స్పష్టమైన హెచ్చరిక వచ్చుచున్నది. "తాను నిలుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" (1కొరింథి 10:12) తలంచుకొనువాడు అనే పదము సంఘ విశ్వాసులు అటువంటి పాపములో కూలిపోవుచున్నాము అని ఏ ఒక్కరు గుర్తించక పోవుటను సూచిస్తున్నది. నేడు మనము కూడా అదే ప్రమాదములో పరుగెడుతున్నామా?

"నేను నిలుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" మనలో ఎవ్వరు ఆ హెచ్చరిక యొక్క వాస్తవమును అనుభవపూర్వకముగా అనుభవించలేదు?

**మనము ఎంతవరకు సహించగలమో అంతవరకు మాత్రమే శోధింపబడునట్లు దేవుడు అనుమతిస్తాడని బైబిలు చెప్పుచున్నది. కాని "సహించగలుగుటకు శోధనలో కూడా తప్పించుకొను మార్గమును కలుగజేయును" (1కొరింథి 10:13) అయితే ఎందువలన ఇంకను చాలా సులభంగా పాపములో పడిపోవుచున్నాము?**

**బుధవారం** **జూలై 29**

## విగ్రహారాధనకు వ్యతిరేకముగా హెచ్చరిక

**1కొరింథి 10:5-22 చదువుడి. మనము విగ్రహారాధన నుండి ఎందుకు పారిపోవలెను?**

1కొరింథి 10:14-22లో పౌలు మరొకసారి విగ్రహాలకు అర్పించిన ఆహారమును గూర్చిన అంశము లేవనెత్తెను. నేడు అనేక సంస్కృతులలో విగ్రహములకు ఆహారమును అర్పించుట ఒక వింత ఆచారముగా కనిపించవచ్చు. అయితే ఈ ఆచారము బైబిలు కాలములో సామాన్యమైన విషయమే. జంతువులను దేవుళ్ళకు బలిగా అన్యమత దేవాలయములలో అర్పించునపుడు, బలిగా అర్పించబడిన జంతువులలో కొంత భాగము అక్కడ పూజలు నిర్వహిస్తున్న పురోహితులకు ఇస్తారు. ఆ మాంసమును పురోహితులు కొంత ద్రవ్యానికి అమ్మేస్తారు. కొంత మాంసము బజారుకు చేరుకుంటుంది. ఈ మాంసమును దుకాణములో వేరేగా అమ్మకుండా, అక్కడున్న ఇతర మాంసముతో కలిపి అమ్ముదురు. దానిని ఒక క్రైస్తవుడు అని విగ్రహాలకు అర్పించిన మాంసమని తెలియకుండా కొని దానిని భుజిస్తాడు. ఈవిషయములో అపొస్తలులిచ్చిన సలహా మేరకు దానిని స్వేచ్ఛగా క్రైస్తవుడు కొనుక్కొనవచ్చును అని చెప్పెను.

ఆ విధముగా ముందుగా దేవాలయములో విగ్రహమునకు అర్పించిన మాంసమును తన ఇంటి యొద్ద క్రైస్తవుడు తిని యుండవచ్చును (1కొరింథి 8:1-13). అయితే అన్యమత దేవాలయములకు వెళ్ళి వారి పండుగలలో పాల్గొని అక్కడ ఆహారమును భుజించుట చాలా స్పష్టముగా క్రైస్తవులకు నిషేధించబడినది. అక్కడున్న ప్రమాణమును బట్టి క్రైస్తవులు ఆ మాంసమును వారి ఇంటి వద్ద ఆహారముగా తినవచ్చును. ఎందువలనంటే విగ్రహములు శూన్యము (1కొరింథి 8:4). అయితే క్రైస్తవులు అన్యమత పండుగలలో పాల్గొనకూడదు. ఎందువలనంటే అది దయ్యములను ఆరాధించిన దానికి సమానమవుతుంది గనుక వారి పండుగలలో పాల్గొనకూడదు. (1కొరింథి 10:20,21) అన్యమత నియమములో పాల్గొనడమంటే క్రైస్తవులు క్రీస్తుతో కూడా ప్రభురాత్రి భోజన సంస్కారములో పాల్గొనినట్లు (1కొరింథి 10:16) దయ్యముల సహవాసములో పాల్గొన్నట్లు అవుతుంది (1కొరింథి 10:20).

అందువలన పౌలు ఈలాగు చెప్పాడు. "మీరు ప్రభువు పాత్రలోనిది దయ్యముల పాత్రలోనిది కూడా త్రాగనేరరు. ప్రభువు బల్ల మీద ఉన్నదానిలోను కూడా పాలు పొందనేరరు (1కొరింథి 10:21). యేసు చెప్పినట్లు "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండ నేరరు. అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును. లేదా యొకని పక్షముగా నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు" (మత్తయి 6:24).

దేవునికి హృదయపూర్వకమైన నమ్మకము అవసరమని పౌలు బోధించెను. విగ్రహారాధనలో పాల్గొనడమంటే "ప్రభువుకు రోషము పుట్టించినవారవుతారు" (1కొరింథి 10:22). ఆవిధముగా క్రైస్తవులు చేయకుండా 1కొరింథి 8:4-6 పౌలు విగ్రహారాధనకు వ్యతిరేకముగా ఎన్నటికి మారని అమోఘుత్వముతో కూడిన ఒక నియమమును ద్వితి 6:4,5 నుండి తీసుకొని అనుగ్రహించెను. "ఇశ్రాయేలీయులూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా ప్రేమింపవలెను" ద్వితియో 6:5లో అన్నిటికన్నా ఎక్కువగా యెహోవా దేవుని ప్రేమించవలెను అనే విషయాన్ని ఆధారము చేసుకొని యేసు ఈ విధముగా చెప్పెను. "నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను" (మార్కు 12:31; లేవి 19:18 కూడా చూడుడి).

**ఒక విగ్రహము అనగానే అదొక రాయియై యుండనవసరములేదు. దేనిలోనైనను నీవు విగ్రహమును తీసుకొనవచ్చు. అవసరమైతే మీరు మీ వ్యక్తిగత జీవితములో ఏ విగ్రహాల నుండి పారిపోవలసియుంది?**

**గురువారం** **జూలై 30**

## విగ్రహారాధనను దూరము చేయవలెను

1కొరింథి 8:1-3లో ఉన్న ప్రకారము మీకు ప్రేమయున్న యెడల అది మిమ్మును విగ్రహారాధన నుండి దూరము చేయును అని పౌలు సెలవిచ్చుచున్నాడు. ఈ వాదనను కొనసాగిస్తూ (1కొరింథి 10:23-11:1)లో దానిని గూర్చి అధ్యయనము చేసెను. 1కొరింథి 8:3లో దేవుని యెడల మన ప్రేమను గూర్చి పౌలు మాట్లాడుచున్నాడు. ఆయన ఇంకా ఈవిధముగా చెప్పెను. "ఎవడును తన కొరకే కాదు. ఎదుటి వాని కొరకు మేలు చేయచూచుకొనవలెను" (1కొరింథి 10:24) ఇతరుల యెడల మనకుండవలసిన ప్రేమ ఇది.

**మార్కు 10:17–22; 12:28–31 చదువుడి. ఈ రెండు వాక్యములలో సమానముగా ఉన్న విషయమేమి? 1కొరింథిలో ఉన్న పరిస్థితికి అవి ఏవిధంగా వర్తిస్తాయి?**

యేసు మార్కు 12:28–31లో ఏమి చేసెనో ఖచ్చితంగా పౌలు 1కొరింథి 10లో అదే చేసెను. అనగా 10 ఆజ్ఞలలో ఉన్న రెండు గొప్ప ఆజ్ఞలను ఒకటిగా కలిపి వేసెను. అన్నిటికన్నా మించి దేవుని ప్రేమించవలెను. ఇతరుల యెడల ప్రేమ కలిగియుండవలెను. ధనికుడైన యవ్వన అధికారి (మార్కు 10:17–22)ని గూర్చిన వృత్తాంతములో యేసు ఈ రెండు రకాలైన “ప్రేమను ఒకటిగా కలిపివేస్తూ అదే సమయములో ద్వితియో 6:4తో ఆ ప్రేమలను ఉదాహరిస్తున్నాడు (మార్కు 10:18) చూడుడి. పది ఆజ్ఞలలో ఉన్న రెండవ భాగముతో మొదటి భాగమును ప్రేమ విషయమై కలిపి వేసెను (మార్కు 10:19ని చూడుడి) ఆ యవనస్తుని యొక్క సమస్య ఏమిటంటే తన సంపదను దేవునికంటే మరియు నూతన పొరుగు వారి కంటెను అమితముగా ప్రేమించెను. (మార్కు 10:22) పరలోకములో ఉన్న ధనముకన్నను ఈ భూలోకములో ఉన్న ధనమునకే అధిక ప్రాధాన్యతనిచ్చెను. పేదల కంటెను తన డబ్బుకే ఎక్కువ విలువనిచ్చెను (మార్కు 10:21) ఆవిధంగా అతడొక విగ్రహారాధికుడు.

యేసు యొక్క బోధలననుసరించి, అన్నిటికన్నా దేవుని ప్రేమించవలెను, మరియు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించవలెను అనే నియమమును గనుక నీవు పాటించిన యెడల పౌలు చెప్పుచున్నాడు. 1కొరింథి 10:27,28లో పేర్కొనిన ఊహాజనితమైన పరిస్థితిని అన్వయించవలసి యున్నది. దీని అర్ధమేమిటంటే చివరికి చట్టపరమైన విషయాలు అంతగా సహాయపడకపోవచ్చు లేక అవి ఎవరైనా ఇతరుల మనస్సాక్షికి దోషముగా ఉండవచ్చును (1కొరింథి 10:23) ఈ నియమమును చాలా జాగ్రత్తగా మాటలతో సంయోగము చేయవచ్చును. “సమస్తమును దేవుని మహిమ కొరకు చేయుడు” (1కొరింథి 10:31) “సమస్తము దేవుని మహిమ కొరకు చేయుడి” అని చెప్పుటలో కొన్నిసార్లు దేవునికి చెందవలసిన మహిమ విగ్రహారాధన రూపములో దొంగిలించే ప్రమాదమున్నది గనుక దేవునికి చెందవలసిన మహిమ ఆయనకు మాత్రమే చెందవలెనని దీని అర్ధమైయున్నది (యెషయా 42:8).

కొరింథి 10:31–11:1లోని పౌలు మాటలు అధ్యాయములు 8–10కి ముగింపుగా ఉపయోగపడుతుంది. పౌలు ఎన్నడు తన స్వప్రయోజనము కొరకు చూచుకొనలేదు గాని “నేను కూడ స్వప్రయోజనమును కొరకు అనేకులు రక్షింపబడవలెనని వారి ప్రయోజనము కోరుచు, అన్ని విషయములలో అందరిని సంతోషపెట్టుచున్నాను” (1కొరింథి 10:33) ఆవిధముగా పౌలు క్రీస్తును అనుకరించెను (1కొరింథి 11:1).

**నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుటకు నీవు ఎట్లు నేర్చుకొనగలవు?**

**శుక్రవారం** **జూలై 31**

## అదనపు అధ్యయనము

ఎలెన్ జి వైట్ పితరులు మరియు ప్రవక్తలులోని “సీనాయి యొద్ద విగ్రహారాధన” పుటలు 315–330 చదువుడి.

"మనము ఒకరితో ఒకరము సరియైన సంబంధములో జీవించిన యెడల ఎంతో మేలు జరుగుతోంది. పరలోకపు దీవెనలను పొందుకున్న ప్రతివారు ఇతరులను చేరుటకు ఉన్న మార్గమును గూర్చి ఎంత వివరముగా చెప్పగలరో అంత వివరముగా చెప్పవలసిన బాధ్యత వారిపైనున్నది. అంతట దేవునిని యదార్ధముగా ప్రేమించేవారు వారి స్వార్ధమనే విగ్రహారాధన నిలిపివేసారు" –ఎలెన్ జి వైట్, ది ఎడ్వంట్ రివ్యూ అండ్ సబ్బాత్ హెరాల్డు నవంబరు 18,1884, పుట 730.

ఇతరుల మీద వారి యొక్క మాటల గురించి క్రియల యొక్క ప్రభావము ఎంతవరకున్నదో అడుగుచున్నాడు. మీరు ఏమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడు.

"అపొస్తలుని యొక్క హెచ్చరికలు కొరింథు సంఘానికి వర్తించినను ఆ మాటలు అన్ని కాలములలో ఉన్న విశ్వాసులకు వర్తిస్తాయి. ముఖ్యముగా నేటి మన దినాలకు కూడా వర్తిస్తాయి. విగ్రహారాధన అనగా కేవలం విగ్రహములను ఆరాధించుటయే గాక, స్వప్రయోజనముల కొరకు పనిచేయుట, సుఖముగా జీవితము సాగిపోవాలనుకొనుట, ఆహారము విషయములో మితిమీరి భుజించుట వంటి అనేక చర్యలు విగ్రహారాధన క్రిందనే వస్తాయి" –ఎలెన్ జి వైట్, అపొస్తలుల కార్యములు, పుటలు 316,317.

"నీవు కొన్ని విషయాలను చేయుటకు నీకు సర్వ హక్కులున్నప్పటికి దేవుని సేవ ముందుకు సాగిపోకుండా నీ చర్యలు అడ్డుపడితే నీకు ఆ పనులను చేయుటకు హక్కు ఉన్నను ఆ పనులను చేయుట మాని వేయి. సత్యమును గ్రహించకుండా నీ పనులు ఇతరులకు ఆటంకము కలుగుచున్న యెడల ఆ పనులను చేయుట ఆపివేయి. అన్ని విషయాలు చట్ట ప్రకారము సరియైన రీతిలోనే యుండవచ్చు. వాటిని చేయుటకు సమయమేమి మించిపోదు" –ఎలెన్ జి వైట్, క్రైస్తవ సంఘము కొరకు సాక్ష్యములు సంపుటి 9, పుట 215.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. అపొస్తలుడైన పౌలు ప్రకారము పరిణతి చెందిన క్రైస్తవుడు అపరిణత కలిగిన వేరొక క్రైస్తవుని, ఆధ్యాత్మికముగా ఎదుగనివ్వకపోవచ్చును. ఇది ఎట్లు సాధ్యమో ఒకసారి ఆలోచించు. అన్నిటిని మించి దేవుని ప్రేమించాలి. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించాలి. ఈ సవాలును ఏవిధంగా పరిష్కరింతువు?

2. చివరికి క్రైస్తవులు సహితము జాగ్రత్త పడని యెడల వారు ఆరాధిస్తున్న కొన్ని విగ్రహాలు ఏమిటి? ఏ విషయాలను మనము విగ్రహాలుగా మార్చి వేయగలము? నీవెంతో జాగ్రత్త వహిస్తున్నను ఏదో ఒక విషయము ఒక విగ్రహముగా మారిపోయే పరిస్థితి ఉండొచ్చు. అట్టిదేమైనా మీలో ఉన్నదా? (1కొరింథి 9:27)

3. 1కొరింథి 10లో పౌలు మాట్లాడుతూ విగ్రహారాధనలో ఉన్న ప్రమాదములను గూర్చి వివరిస్తూ విగ్రహారాధన నుండి పారిపొమ్మని చెప్పెను (1కొరింథి 10:14) విగ్రహారాధన ఎందువలన చాలా చెడ్డది?

❋✶❋